keratam.in www.digital.keratam.in

కెరటం

బుధవారం, 28 డిసెంబర్ 2022 పేజీలు 08







# శ్రమజీవులు కదలండోయ్..!

## రేపు ఖమ్మంలో వ్యవసాయ కార్మిక సంఘం బహిరంగసభ

- అరుణారుణ తోరణాలు...ఫ్లెక్సీలతో ఎరుపెక్కిన నగరం
- ముస్తాబవుతున్న ఎస్ఆర్అబీజీఎన్ఆర్ డిగ్రీ కాలేజీ మైదానం
- హాజరుకానున్న కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్
- లారీలు, బస్సులు, వ్యాన్లలో వేలాదిగా తరలేందుకు సిద్ధం

**ఖమ్మం, డిసెంబర్27(కెరటం ప్రతినిధి)**

ఖమ్మం ఎరుపుమయం అయింది. ఎటుచూసినా అరుణారుణ తోరణాలు, ప్లెక్సీలు దర్శనమిస్తున్నాయి. ఈనెల 29నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలో భాగంగా 29వ తేదీ సాయంత్రం ఖమ్మంలో భారీ బహిరంగసభ నిర్వహించేందుకు సంఘం బాధ్యులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ హాజరవుతున్నారు. ఈ బహిరంగసభకు లక్షలాదిగా తరలాలని సంఘం నేతలు పిలుపునిచ్చారు. సుమారు లక్ష మంది వరకు ఈ సభకు రావచ్చని అంచనా వేస్తున్నారు. దానికి తగిన విధంగా సభా స్థలి ఖమ్మం ఎస్ఆర్అండ్అబీజీఎన్ఆర్ కళాశాల మైదానాన్ని సిద్ధం చేస్తున్నారు. సభా ఏర్పాట్లను వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు తమ్మినేని వీరభద్రం, వ్యవసాయ కార్మికసంఘం, రైతుసంఘం నేతలతో కలిసి మంగళవారం పరిశీలించారు.



### ఊళ్లన్నీ కదులుతున్నాయ్..!

భూపోరాట గడ్డ ముదిగొండకు చెందిన అక్క... తెలంగాణ సాయుధ పోరాట వీరులు పురిటిగడ్డ బోనకల్, మధిర, తల్లాడ మొదలు వైరా, కొణిజర్ల మండలాల వరకు ..ఇటు పాలేరు నియోజకవర్గం నుంచి సోదరీ సోదరులు. 'పోడు'దారిలో పోరన్నలకు అండగా నిలుస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నేతల పిలుపునందుకుని కదిలేందుకు సిద్ధమైన భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల ఆదివాసీ బిడ్డలు... ఇలా చెప్పుకుంటూ పోతే ఊళ్లుఊళ్లన్నీ వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ సందర్భంగా గురువారం ఖమ్మంలో నిర్వహించే బహిరంగసభకు దండుగా కదులుతున్నారు. మూడువేలకు పైగా లారీలు, బస్సులు, వ్యాన్లను ఇప్పటికే ప్రాంతాల వారీగా స్వచ్ఛందంగా సిద్ధం చేసుకున్నారు. వ్యవసాయ కూలీలు, రైతులు, కౌలురైతులకు అండగా నిలవడంలో కేరళ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది. ఈ నేపథ్యంలో ఈ బహిరంగసభకు కేరళ సీఎం విజయన్ ను ఆహ్వానించారు. ఆ రాష్ట్రంలో వ్యవసాయదారులు, కూలీల కోసం అమలవుతున్న పథకాలు, పర్యవసానాలు, ఫలితాలు తెలుసుకోవాలని ఊరూరా జనం కదలిరావాలని ఉవ్విలూ రుతున్నారు. ఇప్పటికే ప్రతి ఊళ్లో ప్రచార రథాలు చెమట చుక్కల ప్రాధాన్యం తెలుపుతూ... కష్టజీవుల కష్టాన్ని దోచు కుంటున్న ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ... పాటల పరవళ్లతో బహిరంగ సభ కోసం ప్రచారం నిర్వహి స్తున్నాయి. ఈ బహిరంగ సభకు లక్షలాదిగా రానుండగా... భక్త రామదాసు కళాక్షేత్రంలో 31వ తేదీ వరకు నిర్వహించే మహాసభకు రాష్ట్రవ్యాప్తంగా 700 మంది ప్రతినిధులను ఆహ్వానించారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయ్ రాఘవన్, బి. వెంకట్ ఈ మహాసభల్లో ప్రతినిధులకు దిశానిర్దేశం చేయను న్నారు. అటు బహిరంగ సభకు, ఇటు మహాసభకు ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి.

### ఎరుపెక్కిన ఖమ్మం....

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ సందర్భంగా 29న నిర్వహించే బహిరంగసభ కోసం ఖమ్మం నగరాన్ని అరుణతోరణాలు, ఫ్లెక్సీలతో అలంకరించారు. ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి మొదలు కోదాడ క్రాస్ రోడ్, వరంగల్ ఎక్స్ రోడ్, కాల్వొడ్డు, త్రీటౌన్ లోని గాంధీచౌక్, మార్కెట్ పరిసరాలు, ముస్తఫానగర్ చౌరస్తా, ఇటు పాతబస్టాండ్, కొత్తబస్టాండ్, మయూరిసెంటర్, సరితా క్లీనిక్ సెంటర్, జడ్పీసెంటర్, ఇల్లెందు క్రాస్లెడ్డు, ఎన్టీఆర్ సర్కిల్, శ్రీశ్రీ సర్కిల్ ఇలా ఎటుచూసినా అరుణారుణ ఫ్లెక్సీలే దర్శనమిస్తున్నాయి.

### కవాత్ వీరులు.. కళాకారులు....

వ్యవసాయ కార్మికసంఘం బహిరంగ, మహాసభల సందర్భంగా గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నుంచి ప్రదర్శన ప్రారంభమవుతుంది. ఈ ప్రదర్శన కోసం మూడువేల మంది రెడ్ షర్ట్ వాలంటీర్లు ఖాకీ పాయింట్, ఎర్రచొక్కాలు, ఎర్ర టోపీ, బూట్లు ధరించి 'ఏక్ దో ఏక్' అంటూ నగర వీధుల్లో కదం తొక్కనున్నారు. వీరిని అనుసరిస్తూ మరో రెండువేల మంది కళాకారులు, ఎర్రచీరలు ధరించిన నారీమణులు. ఆటపాటలతో అలరించనున్నారు. బహిరంగసభ ప్రాంగణం ప్రవేశద్వారం మొదలు సభా స్థలి వరకు కేరళ సీఎంకు వీరంతా ప్రత్యేక స్వాగతం పలుకుతారు. మొత్తమ్మీద పోరు ఖమ్మం... గురువారం కష్టజీవుల గుమ్మంగా మారనుంది.

## మెయిన్ వర్క్ షాప్‌లో

# డైరెక్టర్ ఇ అండ్ ఎం పర్యటన

**శామ్, డిసెంబర్27(కెరటం ప్రతినిధి)**

డైరెక్టర్ ఇ అండ్ ఎం సత్యనారాయణ రావు మెయిన్ వర్క్ షాప్‌లో తయారు అవుతున్న కన్వేయర్ రోలర్స్ తయారీ విధానాన్ని పరిశీలించారు. రొలర్స్ తయారీ విధానంలో పాటిస్తున్న నాణ్యత, రక్షణ విధానాలను పరిశీలించి కార్మికులకు, అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది. గత పర్యటనలో సూచించిన విధానాలను కచ్చితత్వం తో పాటిస్తుండటంతో హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా నాణ్యతతో పాటు సేఫ్టీ నియమాలను పాటిస్తూ అధిక ఉత్పత్తి సాధించాలి అని సూచించడం జరిగింది. మెయిన్ వర్క్ షాప్ మొత్తం కలియ తిరిగి ఇతర యంత్రాల పనితీరుని, వాటి ద్వారా ఉత్పత్తి అవుతున్న విడి



భాగాలను పరిశీలించి పని గంటలు వృదా కాకుండా చూసుకోవాలి అని సూపర్ వైజర్‌లు, అధికారులను ఆదేశించారు. రానున్న మూడు మాసాలు అందరం కలిసి కట్టుగా పనిచేసి, నాణ్యతతో కూడిన కన్వేయర్ రోలార్స్ ఉత్పత్తి పెంచుతూ, రక్షణ సూత్రాలను పాటిస్తూ కంపెనీ ఉత్పత్తి, ఉత్పాదకత సాధించడంలో అందరూ భాగస్వాములు కావాలని ఆదేశించారు. ఈ పర్యటనలో డైరక్టర్ వెంట జీఎం సెంట్రల్ వర్క్ షాప్ గణపతిరావు,ఎస్ ఓ టూ డైరెక్టర్ ఈ అండ్ ఎం (కోల్) జీ.సూర్య కుమార్ జి.ఎం ట్రాన్స్ పోర్ట్ ఎన్. దామోదర్ రావు,ఎస్ ఓ టూ జి ఎం( పవర్ ) రావు, మెయిన్ వర్క్ షాప్ డీజీఎం రాజీవ్ కుమార్, గుర్తింపు సంఘం వైస్ ప్రెసిడెంట్ సోమిరెడ్డి,పిట్ సెక్రటరీ హమీద్, మరియు ఇతర అధికారులు,సూపర్ వైజర్ లు,కార్మికులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.








## డిసెంబర్ 31 లోగా లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాలి

### జిఎం పర్సనల్ వెల్ఫేర్, ఆర్‌సి కె.బసవయ్య

**శామ్, డిసెంబర్27(కెరటం ప్రతినిధి)**

సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సీపీఆర్‌ఎంఎస్ మెడికల్ కార్డ్ల రిన్యూవల్ కోసం ఈ సంవత్సరం నవంబర్ 2022 నుండి డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ ను జీవన్ ప్రమాణ్ సమీకృత పోర్టల్ ద్వారా సమర్పించేందుకు యాజమాన్యం ఏర్పాట్లు చేసింది. ఈ ఒక్కసారికీ ఇప్పటివరకు తమ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించని విశ్రాంత ఉద్యోగులు తమ వీలును బట్టి డిజిటల్ మాధ్యమంలో గానీ, లేదా ఇంతకు మునుపు ఉన్న (హార్డ్ కాపీ, స్కాన్ కాపీ, ఈ మెయిల్) పద్దతిలో గానీ లైఫ్ సర్టిఫికెట్ ను డిసెంబర్ 31వ తేదీ లోగా సమర్పించే సౌకర్యాన్ని అందుబాటులో ఉంచారు. ఇప్పటివరకు సీపీఆర్‌ఎంఎస్-ఎన్‌ఈ లబ్దిదారులు 33292 మంది ఉంటే అందులో కేవలం 27098 మంది మాత్రమే వివిధ మద్యమాలలో లైఫ్ సర్టిఫికేట్ సమర్పించారు. సీపీఆర్‌ఎంఎస్-ఈ లబ్దిదారులు మొత్తం 1772 ఉండగా, కేవలం 1593 మాత్రమే ఇప్పటివరకు లైఫ్ సర్టిఫికేట్ సమర్పించారు. తమ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించకపోతే జనవరి 2023 నుండి స్కీమ్ నిబంధనలకు అనుగుణంగా ఉచిత వైద్య సేవలు నిరాటంకంగా పొందలేరు. కనుక సిపిఆర్‌ఎంఎస్-ఎన్‌ఈ లబ్దిదారులైనటువంటి మిగతా 6194 మంది వెంటనే తమకు అనుకూలమైన ఏ మాధ్యమం ద్వారా నైనా (హార్డ్ కాపీ, ఈ మెయిల్, డిజిటల్ మాధ్యమం) డిసెంబర్ 31వ తేదీ 2022 లోగా లైఫ్ సర్టిఫికేట్ సమర్పించవలసి ఉంటుందని జిఎం పర్సనల్ వెల్ఫేర్, ఆర్‌సి కె.బసవయ్య తెలిపారు. అలాగే సిపిఆర్‌ఎంఎస్-ఈ లబ్దిదారులైన మిగతా 179 మంది కూడా తమకు అనుకూలమైన ఏదేని మాధ్యమంలో (హార్డ్ కాపీ- సిపిఆర్‌ఎంఎస్ సెల్ సిఎంఓ ఆఫీస్ కి, ఈ మెయిల్-%ఎజూతీఎంవఏంఎఎశ్రీఎఱఅవం.ఎశీఎ% కి, డిజిటల్ మాధ్యమం) డిసెంబర్ 31వ తేదీ లోగా లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాలని జిఎం పర్సనల్ ఈఈ సెల్ శ్రీ ఏ. కుమార్ రెడ్డి తెలియజేశారు. జిఎం పర్సనల్ వెల్ఫేర్, ఆర్‌సి కె.బసవయ్య ఒకసారి డిజిటల్ మాధ్యమంలో లైఫ్ సర్టిఫికేట్ సమర్పించిన తరువాత మరలా కాగితపు ప్రతలను కార్యాలయంలో సమర్పించే అవసరం లేదని స్పష్టం చేశారు.




## మైనారిటీ రిజర్వేషన్ 12శాతానికి పెంచాలి

### సంచార ముస్లిం తెగల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రసూల్

**శామ్, డిసెంబర్27(కెరటం ప్రతినిధి)**

మైనారిటీ రిజర్వేషన్ 12శాతానికి పెంచాలని సంచార ముస్లిం తెగల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రసూల్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముస్లిం సంచార తెగల సంగం రాష్ట్ర కమిటీ సమావేశం మంగళవారం నాడు బీసీ భవన్‌లో రాష్ట్ర అధ్యక్షులు సైదా ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రసూల్ మాట్లాడుతూ వెనకబడిన ముస్లిం సంచార తెగలు ఎంతోకాలంగా దిన పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని, ఉండేందుకు కనీస వసతి గృహాలు లేవని, ముస్లిం గలకు ఎటువంటి న్యాయం జరిగే పరిస్థితి లేదని, అడిగేవాడు లేక ముస్లింలను కనీసం పట్టించుకునేవారు కరువయ్యారని, విద్య వైద్యంలో కూడా వెనకబడ్డారని, జిల్లాలోని చాలా మండలాలకు షాదీ ఖానాలు లేవని కొన్ని మండలాలలో ఉన్నప్పటికీ కనీసం వాటిని పట్టించుకునే పరిస్థితి లేదని,గ్రామాలలో ముస్లిం తెగల స్మశానవాటికలు కరువయ్యాయని, వెనుకబడిన తరగతులలో ముస్లిం సంచార తెగలు కూడా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం 50 కోట్ల మైనారిటీ లోన్‌లను ప్రకటించినప్పటికీ బీసీ-ఈ 14 తెగలతో పాటు వేరే వేరే తెగలను కూడా ఇందులో కలిపి నిధులు మంజూరు చేస్తే ముస్లిం సంచార తెగలకు న్యాయం జరగదని, కేటాయించిన నిధులను ప్రత్యేకించి ముస్లింలను గుర్తించి ఇవ్వాలని, మైనారిటీ రిజర్వేషన్ 12శాతానికి పెంచాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సర్దార్, కోశాధికారి గఫార్,దమ్మపేట మండల సంచార ముస్లిం తెగల అధ్యక్షులు షేక్ యాకూబ్ పాషా,జిల్లా మైనారిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పేద రైతులు లూటీ..

# కార్పొరేట్లకు మాఫీ

- పెట్టుబడిదారులకు రూ.32లక్షల కోట్ల రుణాలు రద్దు
- రుణమాఫీ లేకపోవడంతో రైతులు రూ. 5 వడ్డీకి రుణాలు
- వ్యవసాయ కూలీలు, రైతుల సమస్యలపై చర్చించేందుకు సభలు
- 29న వ్య.కా.స బహిరంగసభను జయప్రదం చేయాలి.
- వ్యవసాయ కార్మికసంఘం మహాసభ ఆహ్వానసంఘం అధ్యక్షులు డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్

**ఖమ్మం, డిసెంబర్27(కెరటం ప్రతినిధి)**

పేద రైతులు, వ్యవసాయ కూలీలను లూటీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు మాత్రం రూ. లక్షల కోట్ల రుణమాఫీ చేస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రం మహాసభ ఆహ్వానసంఘం అధ్యక్షులు యలమంచిలి రవీంద్రనాథ్, తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. రిజర్వుబ్యాంక్ లెక్కల ప్రకారం ప్రభుత్వ, ప్రయివేటు బ్యాంకులు రూ.32 లక్షల కోట్ల రుణాలను కార్పొరేట్లకు మాఫీ చేస్తే పేద రైతులకు ఒక్కపైసా రద్దు చేయలేదన్నారు. వ్యవసాయ కార్మికులు, పేద రైతుల సమస్యలపై చర్చించేందుకు 29-31వ తేదీ వరకు ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు దీనిలో భాగంగా 29వ తేదీ సాయంత్రం ఎస్ఆర్ఎబీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగసభకు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ హాజరవుతున్నట్ల తెలిపారు. స్థానిక సుందరయ్య భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 29న బహిరంగసభకు లక్ష మంది ప్రజానీకం తరలిరానున్నట్లు తెలిపారు. స్థానిక పెవిలియన్ గ్రౌండ్ నుంచి బహిరంగసభా స్థలి వరకు వేలాది మందితో ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో మూడువేల మంది రెడ్ వాలంటీర్ల కవాత్, రెండువేల మంది కళాకారులు తమ కళారూపాలతో ఆకట్టుకుంటారని వివరించారు. ఈ ప్రదర్శనలో మాజీ పార్లమెంట్ సభ్యులు తమ్మినేని వీరభద్రం, అఖిల భారత వ్యవసాయ కార్మికసంఘం జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయ్ రాఘవన్, బి.వెంకట్ ఇతర నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ బహిరంగసభ, ప్రదర్శనను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.



ఈ మహాసభల్లో వ్యవసాయ కార్మికుల సమస్యలపై చర్చిస్తామన్నారు. వ్యవసాయ కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. వ్యవసాయ కూలీల పనికల్పనకు పోరాడి సాధించుకున్న ఉపాధిహామీ పథకాన్ని నీరుగార్చేలా కేంద్రం చర్యలు ఉన్నాయన్నారు. రోజుకు రూ. 245 చొప్పున వందరోజులు మాత్రమే పని కల్పిస్తున్న కేంద్రం దీనిలోనూ అనేక ఆంక్షలు పెడుతోందన్నారు. ఇప్పటికీ అనేక మందికి వ్యవసాయ కూలి లేక నగరాలు, పట్టణాలకు వచ్చి అడ్డాకూలీలుగా జీవనోపాధి పొందుతున్నాని, పనిదొరికితే సరే లేదంటే పస్తులుంటున్నారని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ రోజువారీ వేతనం కేరళ రాష్ట్రంలో గరిష్టంగా రూ. 291గా ఉందన్నారు. మన రాష్ట్రంలో క్వింటాల్ ఏ గ్రేడ్ ధాన్యం రూ.2080గా ఉండగా కేరళలో ఈ ధరకు అదనంగా క్వింటాల్కు రూ.800 చెల్లిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ కూలీలు రైతులకు అనేక వెసులుబాట్లు కల్పిస్తున్న ఆ రాష్ట్ర విధానాలను వివరించేందుకే కేరళ ముఖ్యమంత్రిని బహిరంగసభకు ఆహ్వానించినట్లు తెలిపారు. కార్పొరేట్లకు 25పైసల లోప వడ్డీకి రుణాలిస్తున్న కేంద్రం... రైతుల రుణాల గురించి పట్టించుకోవడం లేదని, ప్రయివేటుగా నూటికి రూ. 5కు వడ్డీలు తెచ్చుకుని రైతులు అవస్థపడుతున్నారన్నారు. 2021లోని దేశవ్యాప్తంగా 27వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ 22% నిధుల కోత విధించినట్లు చెప్పారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ సమావేశంలో రైతుసంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మెరుగు సత్యనారాయణ, పొన్నం వెంకటేశ్వర్లు, విద్యావేత్త ఐవీ రమణారావు, సోషల్ మీడియా ఇన్చార్జి వై. విక్రమ్, పిట్టల



రవి, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ యర్రా శ్రీకాంత్, ఐద్వా జిల్లా, అధ్యక్ష కార్యదర్శులు బండి పద్మ, మాచర్ల భారతి, జిల్లా నాయకులు బుగ్గవీటి సరళ, మెరుగు రమణ, ఝాన్సీ, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు తుమా విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్టేషన్ల రద్దు నాటకం

## పిడియస్‌యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపాటి పృథ్వీ

**శామ్, డిసెంబర్27(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన శాఖ అధికారులు వసతి గృహాలలో పనిచేసే హెచ్ డబ్ల్యు ఓ, ప్రధానోపాధ్యాయుల డిప్టేషన్ లు రద్దుచేసి తమ సొంత పోస్టు లకు పంపిస్తున్నట్లుగా చేసిన డిప్టేషన్ రద్దు ఓ నాటకం అని పిడియస్‌యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపాటి పృథ్వీ ఓ ప్రకటనలో తెలియజేశారు. గిరిజన శాఖ జిల్లా అధికారులు సందర్భరాహిత్యంగా విద్యా సంవత్సరం ముగింపు సందర్భంలో ఇలాంటి నిర్ణయం తీసుకోవడం వెనకాల అనేక అనుమానాలకు తావిస్తుందని ఆయన పేర్కొన్నారు. డిసెంబర్ 22వ తారీకున ఈ నిర్ణయం వెలువడింది. కానీ రాత్రికి రాత్రే మారిపోయిందనే ప్రచారం కూడా జోరుగా నడుస్తుంది. గిరిజన సంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారి పిఓ తీసుకున్న నిర్ణయమే ఇలా తారుమారయ్యే పరిస్థితులు ఉంటే అసలు పిఓ తీసుకున్న నిర్ణయం తప్పుడు నిర్ణయమా ? లేక పీవోను సైతం జిల్లా అధికారులు తప్పుదారి పట్టిస్తున్నారా అనే అనుమానాలు లేకపోలేదని ఆయన అన్నారు. గిరిజన శాఖలో విద్యాభివృద్ధి కోసమే డిప్టేషన్ లు చేపడుతున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ విద్యార్థుల చదువుల కోసం




కాకుండా అదే శాఖలో పనిచేస్తున్న కొద్దిమంది పైరవీకారులకు ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.ఎందుకంటే అవసరాల రీత్యా డిప్యూటేషన్ అనేది కేవలం ఒక్క సంవత్సరం మాత్రమే ఉంటుంది కానీ సంవత్సరాల తరబడి ఒకే వసతి గృహంలో డిప్యూటేషన్ పై కొనసాగించడం అంటే అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. డిప్టేషన్ పేరుతో శాఖలో పనిచేసే కొంతమంది పైరవీకారులు సూచించిన వారిని తమకి ఇష్టమైన ప్లేసులకు పంపించడం,అధికారుల కోపతాపాలకు గురైె హెచ్ డబ్ల్యు ఓల స్థాన చలనం చేయడం లాంటివి మాత్రమే ఇప్పటివరకు డిప్టేషన్ ప్రక్రియ కొనసాగింది తప్ప విద్యార్థులకు ఏమాత్రం ఉపయోగం జరగలేదని అధికారులు తీసుకునే ఇలాంటి నిర్ణయాల మూలంగా గిరిజన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డిప్టేషన్ లు వేయడం కానీ,రద్దు చేయడంలో కానీ ఉన్నతాధికారుల ప్రయోజనాలు నెరవేరుతున్నాయే తప్ప విద్యార్థులకు ఎలాంటి ఉపయోగం జరగడం లేదని ఆయన అన్నారు. అధికారులు ఏ ఉద్దేశ్యంతో డిప్టేషన్ల రద్దు అనే నిర్ణయం తీసుకున్నప్పటికీ డిప్టేషన్ రద్దు ప్రక్రియను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటివరకు డిప్టేషన్ పద్ధతిలో కొనసాగుతున్న హెచ్ డబ్ల్యూఓ లతోపాటు %ట్రూూజ% ద్వారా వచ్చిన రెగ్యులర్ వార్డెన్లను కూడా స్థానచలనం చేయడం సరైంది కాదని ఒక పక్క డిప్టేషన్ ల రద్దు అంటూనే వారిని రెగ్యులర్ పోస్టుల నుండి స్థానచలనం చేయడం అంటే మరో రకంగా డిప్యూటేషన్ పద్ధతిని కొనసాగించడమేనని ఆయన పేర్కొన్నారు. రెగ్యులర్ వార్డెన్లను తమ సొంత ప్లేస్ లోనే ఉంచాలని ఆయన తెలిపారు. డిప్టేషన్ ద్వారా వచ్చిన వార్డెన్ లను డిప్టేషన్ రద్దు చేసి వారి ఒరిజినల్ ప్లేస్ పంపించాలని దీని వలన విద్యార్థులకు కొంతమేరకైన న్యాయం జరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. హెచ్ డబ్ల్యు ఓ ల డిప్యూటేషన్ రద్దు చేశారు కానీ హెచ్ డబ్ల్యు ఓ నుండి పై అధికారిగా డిప్యూటేషన్ పద్ధతిలో కొనసాగుతున్న అధికారుల డిప్టేషన్ మాత్రం ఎందుకు రద్దు చేయలేదని ఈ విషయంలో అధికారుల మతలబు ఏమిటని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా హెచ్ డబ్ల్యు ఓల వ్యవస్థను నిర్వర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయని అధికారులు తీసుకున్న నిర్ణయంలో కన్వర్టెడ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులకు హెచ్డబ్ల్యూ ఓ ల బాధ్యతలు ఇవ్వడం మూలంగా విద్యార్థులకు పూర్తిస్థాయిలో విద్యా అందకుండా పోతుందని దీని మూలంగా గిరిజన విద్యార్థులు నష్టపోతారని అదేవిధంగా ప్రధానోపాధ్యాయులకు, వార్డెన్లకు కొత్త చిచ్చు రాసుకునే ప్రమాదం ఉంటుందని ఈ వైరుధ్యాల నడుమ విద్యార్థులు తీవ్రంగా నలిగిపోయే పరిస్థితి ఏర్పడుతుందని తక్షణమే నిర్ణయం విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# కదిలిన విద్యార్థిలోకం..

## ఘనంగా ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- 53 ఏళ్ల ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమ స్ఫూర్తితో నూతన విద్యా విధానాన్ని తరిమికొడతాం
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గార్లపాటి పవన్ కుమార్




**శామ్, డిసెంబర్27(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గార్లపాటి పవన్ కుమార్ జండా ఆవిష్కరించి మాట్లాడుతూ.. 1970 డిసెంబర్ 27 నుండి 31 వ తేదీలో కేరళ రాష్ట్రం త్రివేంద్రం అనే ప్రాంతంలో అధ్యయనం పోరాటం అనే నినాదంతో స్వతంత్రం, ప్రజాస్వామ్యం,సోషలిజం. అనే లక్ష్యాలతో 11 మంది సభ్యులతో ఏర్పడి 53 ఏళ్ల విద్యార్థి ఉద్యమంలో ప్రస్తుతం కోటి మంది సభ్యులతో ఉన్నా ఏకాక విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. 53 ఏళ్ల కాలంలో విద్యార్థుల పక్షాన ఉంటూ అనేక విద్యార్థి ఉద్యమ పోరాటాలు అనేక నిర్వహించిన సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. చాలామంది విద్యార్థుల నాయకులని కోల్పోయి, ఎన్నో నిర్బంధనలు ఎదుర్కొంటూ ఓర్వలేని వ్యక్తులు దాడులు చేస్తున్నప్పటికీ, ఎక్కడ కూడా వెనక్కి తగ్గకుండా నిత్యం విద్యార్థుల పక్షాన ఉంటూ అనేక రూపాల్లో భవిష్యత్తు విద్యారంగానికి కొట్లాడుతుందని అన్నారు. మా దేహాలు ముక్కలైన కానీ,ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం అని నినాదంతో ముందడుగు వేస్తున్నారని అన్నారు.రాబోయే రోజుల్లో కూడా మన రాష్ట్రంలో స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్ ఇవ్వక అనేకమంది







విద్యార్థులు నిత్యం మధ్యలోనే ఆపే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. స్కాలర్ షిప్లు వచ్చేదాకా విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జూనియర్ కళాశాలలో పోరాటం నిర్వహిస్తామని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని 53 ఏళ్ల ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమ స్ఫూర్తితో తరిమికొట్టే దాకా పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సిలబస్ లో మత గ్రంథాలను చేర్చడాన్ని వెనక్కి తీసుకోవాలి

### ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్

**శామ్, డిసెంబర్27(కెరటం ప్రతినిధి)**

సిబిఎస్ఇ సిలబస్లో నూతన విద్యావిధానంలో భాగంగా ఆరు, ఏడు తరగతులలో కేంద్రం ప్రభుత్వం భగవద్గీతను చేర్చాలనే నిర్ణయం తీసుకో వడాన్ని వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోంది. ఇంటర్మీడియట్ లో కొన్ని శ్లోకాలును పదకొండు, పన్నెండు తరగతులలో సంస్కృతం పాఠ్యాంశాల్లో చేర్చాడం అంటే విద్యను కషాయికరణ చేయడం అని ఎస్ఎఫ్ఐ భావిస్తోంది. విద్య అనేది సమాజానికి ఉపయోగపడి మానవ వనరులను అభివృద్ధి చేసేదిగా ఉండాలి తప్ప మతం పేరుతో సమాజాన్ని చీల్చేందుకు ఉపయోగ పడకూడదు. విద్యలో మత గ్రంథాలను తీసుకుని రావడం అంటే రాజ్యాంగ హక్కులు కాలరాయడమే. శాస్త్రియ విద్య విధానంతోనే శాస్త్ర,సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందుతాయి తప్ప.మత గ్రంథాలు మూలంగా కాదు. పాఠశాల విద్యలో భగవద్గీతను ప్రవేశ పెట్టడాని వెనక్కి తీసుకోని శాస్త్రియవిద్యను అందించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది.బిజెపి ఆర్ఎస్ఎస్ సిద్దాంతాలు విద్యరంగంలో తీసుకురాకుండా విద్యార్థులు పోరాడాలని ఎస్ఎఫ్ఐ పిలుపు నిస్తుంది.



# సీఎస్‌ని కలిసిన ఎమ్మెల్యే వనమా..

**శామ్, డిసెంబర్27(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం లోని సింగరేణి భూ నిర్వాసితులు సరటీ వనమా నగర్, మాయాబజార్, కిరోసిన్ బంక్ రైల్వే భూ నిర్వాసితుల సమస్యలపై కొత్తగూడెం నియోజకవర్గ శాసనభ్యులు వనమావ వెంకటేశ్వరరావు మంగళవారం సీఎస్ సోమేష్ కుమార్‌తో చర్చించారు. హైదరాబాదులో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసి కొత్తగూడెం నియోజకవర్గం సింగరేణి భూ నిర్వాసితులస రటీ, వనమా నగర్, మాయాబజార్, కిరోసిన్ బంక్ ఏరియా రైల్వే భూ నిర్వాసితుల ఇంటి స్థలాల సమస్యపై సిఎస్ సోమేశ్ కుమార్‌తో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చర్చించడం జరిగింది. దీనిపై స్పందించిన సిఎస్ సోమేశ్ కుమార్ వెంటనే సీసీలఏ రజత్ కుమార్ షైనీ భూ నిర్వాసితులకు స్థలాలు కేటాయించాలని ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే అందరికీ ఇంటి స్థలాలు కేటాయిస్తారని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు.



## చట్టసభల్లో బీసీలకు 52 శాతం

# రిజర్వేషన్లు కల్పించాలి

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**శామ్, డిసెంబర్27(కెరటం ప్రతినిధి)**

బీసీ రిజర్వేషన్లు పెంచి,బీసీలకు చట్టసభల్లో 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని రాఘవపురం గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రాష్ట్రంలో బీసీ వర్గాల జనాభా 50 శాతానికి పైగా ఉంటే విద్య,ఉద్యోగ తదితర రంగాల్లో బీసీలకు కేవలం 27 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలవుతున్నయన్నారు. 75 ఏండ్లుగా బీసీలకు తమ వాటా దక్కట్లేదన్నారు. 8 శాతం ఉన్న ఆర్థికంగా వెనుకబడిన(ఈడబ్ల్యూఎస్)




అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు కేంద్రం కల్పించిందని గుర్తుచేశారు.బీసీ కులాగణన చేపట్టి బీసీలకు రిజర్వేషన్లు 50 శాతానికి పెంచాలని చట్ట సభల్లో 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. 75 ఏళ్ళుగా బీసీ సమాజాన్ని జాతీయ, ప్రాంతీయ పార్టీలు మోసం చేస్తున్న వైనాన్ని బీఎస్పీ ఎండగడుతుందని స్పూష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండేటి ఆదినా రాయణ, ఉపాధ్యక్షుడు కత్తి బాలక్రిష్ణ, బాణోత్ వాసు, బుర్రి రవిచంద్ర, ఎస్.కె.సమీర్ తదితరులు పాల్గొన్నారు.



## పలువురికి పొంగులేటి పరామర్శ

**శామ్, డిసెంబర్27(కెరటం ప్రతినిధి)**

తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మంమాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం సాయంత్రం కొత్తగూడెం నియోజక వర్గంలో పలు కుటుంబాలను పరామర్శించారు. పొంగులేటి వెంట జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, టీబీజీకే ఎస్ కార్పొరేటర్ సోమిరెడ్డి, తాండ్ర నాగబాబు, మైనార్టీ నాయకులు గౌస్ భాయ్, మసూద్ భాయ్, సుందర్ రాజు, రెడ్డి, కేకే శీనన్న, వాణి రెడ్డి, సత్తిరెడ్డి, వనమా రాము, రెడ్డి, దుర్గారాశి సతీష్, పండు, బాల పాసి, పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.



## రేపు బీఆర్ఎస్ సోషల్ మీడియా విస్తృతస్థాయి సమావేశం

**పినపాక నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు యాంపాటి సందీప్ రెడ్డి**

**శామ్, డిసెంబర్27(కెరటం ప్రతినిధి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని వాసవి నగర్ లోని గిరిజన భవన్ నందు ఈనెల 29వ తేదీ నాడు ఉదయం 10 గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అన్ని మండలాల అధ్యక్షులు, ముఖ్యమైన సోషల్ మీడియా వారియర్స్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు యాంపాటి సందీప్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి అధిక సంఖ్యలో సోషల్ మీడియా వారియర్స్ అందరూ హాజరై విజయవంతం చేయాలని సందీప్ రెడ్డి పిలుపునిచ్చారు.

## క్రీడా పోటీల్లో పాల్గొన్న ఎండి.రజాక్

**శామ్, డిసెంబర్27(కెరటం ప్రతినిధి)**

శ్రీరాంపూర్ ఏరియాలో డబ్ల్యు.పి.ఎస్, జి.ఎ, ఆధ్వర్యంలో ప్రగతి స్టేడియంలో నిర్వహిస్తున్న బాడీ బిల్డింగ్,వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, లో పార్టిసిపేట్ చేయడానికి వెళ్లిన కొత్తగూడెం ఏరియా మరియు కార్పొరేట్ ఉద్యోగులు,ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొనడం జరిగింది, వక్తలు మాట్లాడుతూ టీబీజీకేఎస్ యూనియన్ ద్వారా అధి నాయకత్వం యాజమాన్యంతో మాట్లాడి అమ్మాయిలకు కూడా బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్, మరియు వెయిట్ లిఫ్టింగ్,అవకాశం ఇప్పిచ్చినట్టు ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో భీముడు,మోహన్ రెడ్డి, లిక్కి చంద్రశేఖర్, చిరంజీవి, మాన్విత, రమాకాంత్, అజీజ్, శ్రీనివాస్ అశోక్, ఎన్. వెంకటేశ్వర్లు,డి రాజు, హనుమంత రాజు, మహేష్, వినయ్, పవన్ కుమార్, పోగుల స్వామి, వాసరాల నాగేంద్రబాబు, ఎం రామకృష్ణ, సిహెచ్ శ్రీనివాసరావు, మల్లికార్జునరావు, సిహెచ్ వెంకటేశ్వర్లు, జైపాల్, లక్ష్మణ రావు, జె.శ్రీనివాస్ రావు, లక్ష్మణ్ సింగ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# మద్దతు ధరలు నిర్ణయించాలి

- రైతు పంటలన్నిటికి స్వామినాథన్ కమీషన్ సిఫారసు ప్రకారం నిర్ణయించాలి
- అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం డిమాండ్
- కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా... అధికారులకు మెమోరాండం అందజేత




**శామ్, డిసెంబర్27(కెరటం ప్రతినిధి)**

2022 డిసెంబర్ 20 నుండి 27 వరకు రాష్ట్ర వ్యాపిత ఆందోళనకు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పిలుపులో భాగంగా ఈరోజు అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అధికారులకు మెమోరాండాం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘం రాష్ట్ర నాయకులు ముద్దా బిక్షం మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం పంటలన్నిటికి కనీస మద్దతు ధరలు సమగ్ర ఖర్చులు మీద 50% (సీ2ం50%) లాభం కలిపి నిర్ణయించాలని, ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్నారు. కనీస మద్దతు ధరల గ్యారంటీ చట్టం వెంటనే చేయాలని, పేద,మద్య తరగతి రైతుల రుణాలన్ని మాఫీ చేయాలని, కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని, మార్కెట్ సమస్యలు పరిష్కరించాలని, 60 సంవత్సరాలు నిండిన రైతులందరికి వృద్ధాప్య ఫించను నెలకు రూ 5000 ఇవ్వాలని, పోడు భూముల సాగుదార్లందరికి వెంటనే హక్కుల కల్పించాలని, అదేవిదంగా గత సీజన్‌లో మొక్కజొన్నలను ప్రభుత్వం కొనుగోలు చేయలేదని, యాసంగిలోనైనా కొనుగోలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం జిల్లా అద్యక్ష కార్యదర్శులు. బుర్రా వెంకన్న, కల్లూరి కిషోర్, వూకె అప్పారావు, ఈసం శంకర్, భానోత్ ధర్మ ,ఆర్ వెంకటేశ్వర్లు, వై రామారావు, ఎస్ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ సభను జయప్రదం చేయండి




**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోండపల్లి శ్రీధర్**

**శామ్, డిసెంబర్27(కెరటం ప్రతినిధి)**

సిపిఎం పార్టీ కార్యాలయం నందు జూలూరుపాడు మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోండపల్లి శ్రీధర్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఈనెల 29 నుండి 31 వరకు ఖమ్మం పట్టణంలో ఎంతో వైభవంగా జరగబోతున్నాయని, ఈ మహాసభ సందర్భంగా ఖమ్మం పట్టణంలో లక్షలాది మందితో ఈనెల 29న బహిరంగ సభ జరగబోతుందని ఈ బహిరంగ సభకు దేశంలోనే ఎంతో ఆదర్శమైన పరిపాలన అందిస్తున్న కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి కామ్రేడ్ పెనరై విజయం గారు హాజరవుతున్నారని ఈ రాష్ట్ర మహాసభల్లో తెలంగాణ రాష్ట్రంలో కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక తీర్మానాలు చేయబోతున్నాయని అలాగే తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్న పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని రాష్ట్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీలు 200 రోజులు పని దినాలు కల్పించాలని రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని తదితర తీర్మానాలపై మహాసభ తీర్మానం చేయనున్నది కావున మండలంలోనిపోడు సాగుదారులు వ్యవసాయ కూలీలు రైతులు కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి యాస నరేష్ పార్టీ మండల కమిటీ సభ్యులు గార్లపాటి వెంకటి పూడల వెంకటేశ్వర్లు గడిదేసి కనక రత్నం లాకావత్ శ్రీను పార్టీసబ్యులుబొల్లి లక్ష్మయ్య గారు ఇతరులు పాల్గొన్నారు

# హక్కుల సాధనకు పోరాడుదాం

**షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మెర శ్రీనివాస్**



**శామ్, డిసెంబర్27(కెరటం ప్రతినిధి)**

ఏజెన్సీ ప్రాంతంలో స్థానికంగా నివసిస్తున్న రిజర్వేషన్లు అమలు చేయాలని ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మెర శ్రీనివాస్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోగల రామవరం మాదిగ సంక్షేమ సంఘం భవన్‌లో ఎస్సీ కులాల పెద్దలతో షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్సిహెచ్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాల రాజ్యాంగపరమైన రిజర్వేషన్లు ప్రభుత్వాలు అమలు చేయక విద్య ఉద్యోగ ఆర్థిక రాజకీయపరంగా తీరని అన్యాయం జరిగిందని వెల్లడించారు. అత్యధికంగా వెనుకబాడుతనానికి గురైన ఎస్సీ కులాల తొలగించిన రిజర్వేషన్ అమలు చేయాలి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎస్సీ జనాభా పెరిగినందున రిజర్వేషన్ 20% పెంచాలని తెలంగాణ రాష్ట్రం నియోజకవర్గాల విభజన చేపడితే జిల్లాకు రెండు ఎస్సీ అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఎస్సీ కులాలకు అంబేద్కర్ గారు సాధించి పెట్టిన రిజర్వేషన్లు కొనసాగించడం కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లా భారీ బహిరంగ సభ కొత్తగూడెంలో నిర్వహించనున్నందున సభను విజయవంతం చేయడానికి కలిసికట్టుగా ముందుకు రావాలని కోరారు. షెడ్యూల్డ్ కులాల కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు అనంతల శ్రీనివాస్ మాదిగ సంక్షేమ సంఘ భవన్ కన్వీనర్ కొయ్యడ వెంకటేశ్వర్లు కార్యదర్శి సామర్ల సమ్మయ్య , ఆర్గనైజింగ్ కార్యదర్శి బరిగెల భూపేష్ కుమార్, రామంచీ శ్రీను,కూరగాయల శ్రీనివాస్, ఐ .శంకర్, ఇల్లందుల పోచయ్య, కొత్తూరు రవి, కాంపెల్లి వాసు , గంగరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.